తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | ఆదివారం 30 నవంబర్ 2025

# వికలాంగత విజయానికి అడ్డు కాదు

**ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించవచ్చు**
**దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు**
**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 29 (జనం సాక్షి) :** వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగులు అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆయా పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు, దివ్యాంగులు, జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







## ర్యాగింగ్ కలకలం

**నాగర్‌కర్నూల్ (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. మెడికల్ కాలేజీలోని జూనియర్ విద్యార్థులను నలుగురు సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. సీనియర్లు తమను వేధిస్తున్నారని జూనియర్లు యాంటీ ర్యాగింగ్ కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ అనంతరం కాలేజీ యాజమాన్యం ఆ నలుగురు సీనియర్ విద్యార్థులను ఒక సంవత్సరం పాటు కాలేజీ నుండి, హాస్టల్ నుండి సస్పెండ్ చేసింది. ఈ ఘటన జరిగి 15 రోజుల క్రితం జరుగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఎరువుల చట్టాలపై డీలర్లకు అవగాహన ఉండాలి

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలవి దిష్టి కళ్లు అనడం సరికాదు

**ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**




**జడ్చర్ల, నవంబర్ 29 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజలవి దిష్టి కళ్లు అంటూ వ్యాఖ్యానించిన ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. పవన్ కు ఏపీపై ప్రేమ ఉంటే తెలంగాణలో ఉన్న ఆస్తులు అమ్ముకొని విజయవాడకు వెళ్లి పోవాలని, అలా చేయకుండా కొత్తగా ఇక్కడ ఆస్తులు ఎందుకు కొంటున్నారని నిలదీశారు. మెగా స్టార్ చిరంజీవికి తమ్ముడు కాకపోయి ఉంటే పవన్ యాక్టర్ అయి ఉండేవారా? అని ప్రశ్నించారు. సామాన్యుడైన తాను పదేళ్లకే సీఎం అభ్యర్థి అవుతానని అంటుంటే పవన్ 15 ఏళ్ల తర్వాత సీఎం అవుతానంటున్నారని, 70 ఏళ్ల వయసులో ఆయన సీఎం అయి చేసేదేముందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల దిష్టి కళ్లు తలగడం కారణంగా గోదావరి ప్రాంతం ఆగమై పోయిందంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ శనివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన అనిరుధ్ రెడ్డి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కూడా మెగాస్టార్ చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్, ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి సినీ హీరోలు అందరినీ అభిమానిస్తామని చెప్పారు. 2019 లో ఆంధ్రలో జరిగిన ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేసిన పవన్ కళ్యాణ్ చిత్తుగా ఓడిపోతే, కనీసం పవన్ ఒక్కరైనా గెలిచి ఉంటే అసెంబ్లీకి వెళ్లి ఉండేవారని తాను కూడా బాధ పడ్డానని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయకుండా చంద్రబాబు నాయుడు తో పొత్తు పెట్టుకొని గెలిచి, పదవి తెచ్చుకున్నారని, పొత్తు లేకుండా ఈసారి కూడా ఒంటరిగా పోటీ చేసి ఉంటే పవన్ సత్తా ఏమిటో తెలిసేదని పేర్కొన్నారు.

# పల్లెలకు ఓట్ల పండుగ

**ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు**
**ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ అభ్యర్థనలు**
**సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు**

**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 29 (జనంసాక్షి) :** పల్లెలకు ఓట్ల పండగ వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. సర్పంచి, వార్డుసభ్యుల స్థానాలకు పోటీచేయాలను కునే ఆశావహులు ఇప్పటి నుంచే అంతర్గత ప్రచారానికి తెర లేపారు. ఓటర్లను కలుస్తూ తమదైన శైలిలో మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒక్క ఛాన్స్. ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా యువకులు దేనికైనా తగ్గేదెలేదంటూ సామాజిక మాధ్యమాల వేదికగా సవాలు విసురుతున్నారు. సర్పంచి బరిలో నిలుస్తున్నానంటూ ఒకరు.. వార్డుసభ్యుడిగా పోటీచేస్తానంటూ మరొకరు.. ఇలా పోటా పోటీగా తమకుతాము పరిచయం చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో రిజర్వేషన్ల వారీగా తమ బలబలాలను అంచనా వేసుకోవడంలో తలమునకలవుతున్నారు.




**సవాలుగా తీసుకుంటూ..**

సామాజిక వర్గాలను తమవైపు తిప్పుకోవడానికి పావులు కదుపుతున్నారు. సామాజిక వర్గాల వారీగా ఏమే రకు మద్దతుంది.. పూర్తిస్థాయిలో మద్దతును కూడబెట్టుకు నేందుకు ఇంకా ఏం చేయాలో తెలుసుకుంటున్నారు. తమను గెలుపిస్తే గుడికి భారీగా విరాళం ఇస్తానని కొందరు.. అభివృద్ధి పనులకు ఇంత వరకు వెచ్చిస్తానంటూ మరికొం దరు బహిరంగ ప్రకట నలు కూడా చేస్తున్నారు. యువకులు, కొత్తవారి తోపాటు మాజీ ప్రజాప్రతినిధులూ ఎన్నికల బరిలో నిలి చేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో గ్రామానికి తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అటు ప్రజల్లోకి తీసుకెళు తూనే ఇటు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచి పదవులను జనరల్కు కేటాయించిన గ్రామాల్లో చాలా మంది పోటీలో నిలిచే అవకాశాలు కనిపి స్తున్నాయి. పార్టీలకు అతీతంగా జరిగే ఎన్నికలైనప్పటికీ అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష భారాస, భాజపా నేతలు సవాలుగా తీసుకుంటున్నారు. బలమైన అభ్యర్థులను ఇప్పటి నుంచే అన్వేషిస్తున్నారు. ఒకే పార్టీలో ఎక్కువ మంది ఆశావాహులున్న చోట భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. వారి భవితవ్యం పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఇప్పటి నుంచే జనంలోకి వెళుతున్నా నామినేషన్ దాఖలు అంకానికి చేరుకునే సరికి అధిష్ఠానం ఎలాంటి ఆదేశాలి ఎ స్తుందోననే ఆందోళన నడుమ కొట్టుమిట్టాడుతున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ పురం నవనీత రవి

**తూప్రాన్ నవంబర్ 29( జనం సాక్షి):** మనోహరాబాద్ మండలం తాజా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలవడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడిగా హిమాపురం శేఖర్ గౌడ్



**తూప్రాన్ నవంబర్ 29 (జనంసాక్షి):** మనోహర్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్ ను ఎన్నుకున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జి ప్రతాపరెడ్డి తెలిపారు. పార్టీ తనపై పెట్టిన బాధ్యతను మండలంలోని అందాల ప్రజలను కలుపుకొని వెళ్తానని వచ్చే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ సత్తా చూపిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం కూలగొట్టిన అధికారులు



**కృష్ణ, నవంబర్ 29 (జనం సాక్షి ):** మండలం తంగిడిగి గ్రామ పంచాయితీ శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కూల్చి వేశారు.దాదాపు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రస్తుతం శితిలావస్థలో ఉండగా ఏ పరిస్థితుల్లో నైనా కూలిపోయే పరిస్థితీ ఉండదాంతో గ్రామస్తుల వినతి మేరకు ప్రస్తుతం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఉండకూడదనే ఉద్దేశ్యం తో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకుడదని కూలగొట్టారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ విజయలక్ష్మి తో, పంచాయతీ కార్యదర్శి విరేష, పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు అన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు ఎంపికైన తనూజ



**కృష్ణ, నవంబర్ 29 (జనంసాక్షి) :** ఉమ్మడి జిల్లా జూనియర్స్ ఖో -ఖో ఇంటర్ డిస్ట్రిక్ చాంపియాన్షిప్ క్రీడా పోటీ లకు కృష్ణ మండలం కున్సి ఉన్నత పాఠశాల విద్యార్థి తనూజ ఎంపిక అయ్యారు.ఈ నెల 17న నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా జూనియర్స్ ఖో -ఖో లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చి తనూజ రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. ఈ విద్యార్థి ఈ నెల 28 నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయిలో పాల్గొంటుంది. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయ బృందం నరేందర్, ఖాసీం ఆలీ, ఉష, సౌమ్య, నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, స్వాతి, గీత, నాగేష్ లు అభినందించారు.

## కుక్కల దాడిలో 10 మేకలు మృత్యువాత



**కొండాపూర్ (జనంసాక్షి) :** మేకలపై కుక్కలు దాడిలో 10 మేకలు మృతి చెందాయి ఈ సంఘటన మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో జరిగింది. బాధితుడు సూర్యాపేట దయానందం, తాను జీవనోపాధికై మేకలు మేపుతాడు తన చేను దగ్గర తాను ఉండడానికి ఏర్పాటు చేసుకున్న నివాస ఆవరణలో మేకలు కట్టేశాడు వాటిపై కుక్కలు స్వైరా విహారంతో ఒకేసారి నాలుగు కుక్కలు విజృంభించి మేకలపై దాడి చేయడంతో10 మేకలు అక్కడికక్కడే మృత్యువాతకు గురయ్యాయి. గ్రామంలో కుక్కల బెడద పేరిగి మనుషులపై కూడా రోడ్డు పైన బైక్‌పైన వెళ్లేవారికి ఇబ్బంది పెడుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

# కాంగ్రెస్‌లో కురుమలను అణచివేస్తున్న కొమ్మూరికి గుణపాఠం చెబుతాం

### కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ కురుమలకే ఇవ్వాలి
### నేడు ఆదివారం ఈవో కార్యాలయం ముట్టడికి బీసీ సంఘాల పిలుపు
### ప్రతాపరెడ్డి వైఖరిపై కురుమ సంఘం నాయకులు ఆగ్రహం

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 29**

కాంగ్రెస్ పార్టీలో కురుమలను అణచివేస్తూ కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ కురుమలకు ఇవ్వకుండా అగ్రవర్ణాలకు కట్టబెడుతూ కురుమలకు అన్యాయం చేస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని కురుమ సంఘం నాయకులు హెచ్చరించారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని ఓ హాల్ లో ఏర్పాటు చేసిన కురుమ సంఘం నాయకులు అత్యవసర సమావేశానికి కురుమ సంఘం జిల్లా నాయకులు ఒగ్గు రాజు, ఓరుగంటి శంకర్ లు హాజరై మాట్లాడుతూ.. కురుమ కులస్తుల ఆరాధ్య దైవం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్, డైరెక్టర్ పదవులు కురుమలకే ఇవ్వాల్సింది పోయి జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జనాభా ప్రాతిపదికన తక్కువ జనాభా గలిగిన ఓకే సామాజిక వర్గానికి చెందిన వారికి కట్టబెడుతూ కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు కురుమలకు ఇచ్చి న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కురుమలకు చైర్మన్




పదవితో పాటు డైరెక్టర్ లను నియమించి తమ కులానికి న్యాయం చేయాలని కోరారు. తాత్కాలికంగా నియమించిన ఉత్సవ కమిటీని రద్దుచేసి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కురుమలకు చైర్మన్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థల్లో కొమ్మూరి ప్రతాపరెడ్డిని గ్రామాల్లో తిరగనివ్వకుండా కురుమ సంఘంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. నేటి చలో కొమురవేల్లికి బీసీ సంఘాలు, కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమురవెల్లి ఆలయ ఈవో కార్యాలయం ముట్టడిస్తామని, ఈ కార్యక్రమానికి కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కురుమ సంఘం సీనియర్ నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కర్రె రవి, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచులో వాటర్ ట్యాంక్

### భయాందోళనలో పెద్దమ్మగడ్డ ప్రజలు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 29 :** చేర్యాల మున్సిపాలిటీలోని రెండో వార్డు పెద్దమ్మ గడ్డ వాటర్ ట్యాంకు కు పగుళ్లు ఏర్పడి కూలిపోయే దశకు చేరింది. దీన్ని పట్టించుకునే నాధుడే లేడు, వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న ఇండ్లవారు ట్యాంక్ కూలిపోతే మా పరిస్థితి ఏంటి అని బిక్కు బిక్కుమంటూ దిన దిన గండంగా రోజులు వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ



అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.ఈ విషయంపై రెండో వార్డ్ బిఆర్ఎస్ ఇంచార్జ్ పచ్చిమట్ల సిద్ధిరాములు గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, వాటర్ ట్యాంక్ కూలి ఏదైనా జరగరానిది జరిగితే అధికారులలే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు.

## తపస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రశాంత్ కుమార్ రాజు, రమేష్



**సంగారెడ్డి, నవంబర్ 29( జనం సాక్షి ) :** మునిపల్లి మండల టి పియుఎస్ (తపస్ ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని స్పెక్ట్రా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మునిపల్లి మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులు పెంటా రెడ్డి, భాస్కర్ దేశ్ అంబరీష్ పరిశీలనలో తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్త్రాత్రి , సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా మునిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులుగా ప్రశాంత్ కుమార్ రాజు, రమేష్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా జనార్ధన్ ఉపాధ్యక్షులుగా రవి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మునిపల్లి మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## రక్తదానం అంటే ప్రాణదానమే

### భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**నారాయణపేట నవంబర్ 29(జనం సాక్షి):** రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లే నని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.శనివారం భజరంగ్ దళ్ హుతాత్మ దివస్ సందర్భంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాం ప్రారంబించారు. ముఖ్య అతిథి నాగురావు నామాజీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాల న్నారు.మీరు ఇచ్చే రక్తంతో ఎందరి ప్రాణాలని రక్షించ వచ్చని అన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ అద్యక్షుడు శ్రావణ్, ప్రవీణ్, సందీప్, చక్రి, విఎచ్‌పి నాయకులు శివ కుమార్, మురళిభత్తడ్, ప్రభాకర్, శివరాయ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా పోక్సో కేసుల్లో కఠిన శిక్షలు

## ప్రాసిక్యూషన్ కమిటీ సమావేశంలో ఘన సన్మానాలు

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 29(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రాసిక్యూషన్ కమిటీ సమావేశంలో కేసులలో కన్విక్షన్ రేటును శిక్షా శాతం పెంచి, అక్విటల్ రేటును విముక్తి శాతంను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో చేపట్టిన చర్యలు విస్తృతంగా సమీక్షించడమైంది. ఈ సందర్భంగా హైకోర్టు, జిల్లా కోర్టుల్లో డ్యూటీలు నిర్వర్తిస్తూ కేసుల పురోగతికి మద్దతుగా నిలుస్తున్న ఎస్సైలు చంద్రశేఖర్,జిక్కిబాబులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవలి పక్షం రోజుల క్రితం జిల్లాలో రెండు ఫోక్సో కేసుల్లో స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు వారు నిందితులకు వరుసగా కఠిన శిక్షలు విధించడం, గద్వాల పోలీసుల నిష్ఠ, నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రతిబింబింపాచేసిందనీ, కోదండాపూర్ పోలీస్ స్టేషన్ కేసు లో ఫోక్సో నిందితుడికి 35 ఏళ్ల జైలు శిక్ష, 50 వేల రూపాయల జరిమానా, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం, శాంతినగర్ పోలీస్ స్టేషన్ కేసు లో ఫోక్సో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష, 40 వేల రూపాయల జరిమానా ఈ రెండు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా దృఢంగా వ్యవహరించిన ఇన్వెస్టిగేషన్ బృందం అప్పటి డి.ఎస్పీ యాదగిరి, ప్రస్తుత డి.ఎస్పీ మొగిలయ్య, ఎస్ఐ మురళి, నాగశేఖర్ రెడ్డి లను సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసిన అదనపు ప్రజా పక్ష న్యాయవాదులు శ్రీనివాస్,విజయకుమార్, కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కిబాబు, ఏ.ఎస్సై ప్రసాద్,హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ ప్రదీప్ సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించి సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, డి.ఎస్పీ మొగిలయ్య, ప్రజాపక్ష న్యాయవాదులు వినోదాచారి, త్రిపాఠి, విజయ్ కుమార్, అలంపూర్, గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్లు కోదండాపూర్ ఎస్ఐ, డిసిఆర్బి, ఐ.టి సెల్ ఎస్సై,కోర్టు డ్యూటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# రక్తదానం అంటే ప్రాణదానమే

## భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**నారాయణపేట నవంబర్ 29(జనం సాక్షి):** రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లే నని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.శనివారం భజరంగ్ దళ్ హుతాత్మ దివస్ సందర్భంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాం ప్రారంబించారు. ముఖ్య అతిథి నాగురావు నామాజీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాల న్నారు.మీరు ఇచ్చే రక్తంతో ఎందరి ప్రాణాలని రక్షించ వచ్చని అన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ అద్యక్షుడు శ్రావణ్,ప్రవీణ్,సందీప్,చక్రి,వి ఎచ్ పి నాయకులు శివ కుమార్,మురళిభత్తడ్,ప్రభాకర్ ,శివరాయ పాల్గొన్నారు.

# ఏకగ్రీవంతో అభివృద్ధి జరగదు.. చట్ట విరుద్ధం

## బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు నరసింహ

**మాగమూర్ నవంబర్ 29 (జనం సాక్షి) :** :గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం ఎన్నికలతో అభివృద్ధి జరగదని ఏకగ్రీవం చట్ట విరుద్ధం అని బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా జనరల్ గా వచ్చిన గ్రామ పంచాయతీలలో ఎక్కువగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని అయితే 10 లక్షలు నుచ్చి కోట్లలో వేలంపాటలలో గ్రామ పంచాయతీని సాధించుకున్న గ్రామ సర్పంచ్ రానున్న రోజులలో గ్రామ పంచాయతీని ఎలా అభివృద్ధి చేస్తాడని అన్నారు. ఎందుకంటే 10 నుండి కోట్లల్లో పెట్టి గ్రామాన్ని కొన్నవాడు ఎంతసేపైనా తాను తిరిగి రాబట్టుకోవ డానికి చూస్తాడు తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఏమాత్రం ఆలోచన చేయరని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా గ్రామంలో ఉండే యువకులు గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరు ఆలోచన చేసి ఏకగ్రీవంగా అడ్డుకోవాలని కోరారు. 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ఓటరు కూడా తను నామినేషన్ వేసి యువత రాజకీయంలోకి రావాలని పిలుపునిచ్చారు. చదువుకున్న యువత ఎలక్షన్లలో అభ్యర్థిగా పోటీలో నిలబడి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే వ్యక్తి ఓటర్లను మెప్పించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే యువత మాత్రమే ముందుకు రావాలని అన్నారు.ఈ ఓటును అమ్ముకోవద్దు నిజాయితీగల పౌరులు నిలబడి గెలవాలని అలా గెలిచినవారు నీతి నిజాయితీతో గ్రామ అభివృద్ధి పథంలో నడిపించడానికి యువత మాత్రమే చేయగలుగుతుందని అన్నారు.




# వరి కోయ్యలకు నిప్పు పెడితే సారం తగ్గుతుంది

## వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్

**కృష్ణ, నవంబర్ 29 (జనం సాక్షి):** మండలం పరిధిలోని కృష్ణ నది సరిహద్దుల్లోని ఉన్న వివిధ గ్రామాల, రైతుల పొలాల్లో వరికొయ్యలను కాల్చివేస్తే భూ సారం తగ్గి రైతులకే నష్టమని కృష్ణ మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు.హర్వెస్టర్ మిషన్తో వరి పంటను కోసే సమయంలో వారిని పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి, దీంతో దున్నే సమయంలో నాగాళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి కోయిలను తగలబెడుతున్నారు. దీనివల్ల రైతులకు అధిక నష్టాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన ఆరోగ్యానికి ఎంతో భారీ నష్టం జరుగుతుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కోయిలను తగలబెట్టొద్దని రైతులకు సూచించారు. మాట్లాడుతూ వరి కొయ్యలు కల్చడం ద్వారా భూసారం కోల్పోతుందని వరికోయిలను కాల్చితే నష్టమే తప్ప ఎలాం టి ప్రయోజనం ఉండదని అన్నారు వరి కొయ్యలను కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూసారాన్ని కోల్పోతుందన్నారు. నత్రజని, ఫాస్పరస్, లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందని, ముఖ్యం గా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు రైతుమిత్ర పురుగులు నశిస్తాయి అన్నారు. దీంతో పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో పాటు భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవకాశం కాలిపోతున్నాయన్నారు. పంటలకు అవసరమైన కలిగే లవణాలు దెబ్బతినడమే కాకుండా పొలాల్లో తిరిగి పాములు ఉడుములు, నెమళ్లు, తొండలు, జింకలు, అనేక జీవ రసాలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పొలాల గట్టు మొరం గడ్డలపైన ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు.



# ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపర్చకపోతే బిజెపి ఆందోళన



**నారాయణపేట నవంబర్ 29(జనం సాక్షి) :** నారాయణపేట ఆర్టీసి డిపో నుంచి ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్,మిర్చి వెంకటయ్య,శీల చంద్రశేఖర్ రెడ్డి, సత్య రఘుపాల్, సై దప్ప హెచ్చరించారు.శనివారం సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుణ్య క్షేత్రాలకు నడిపే బస్సులు ఇలా ప్రారంభిస్తారు అలా రద్దు చేస్తారని విమర్శించారు. కర్ణాటక బస్సులు నడుస్తుండ దంతో తెలంగాణ ఆదాయం కొల్లగొడుతున్నారని అన్నారు.అయినా ఆర్టీసి అధికారులకు పట్టడంలేదని అన్నారు.ప్రజల సౌకర్యం కోసం ఆదాయం కోసం ఇంటర్ స్టేట్ పర్మిట్ తీసుకుని సైదాపూర్, యాడగిర్, రై చూర్,సెడం,గుల్బర్గా ప్రాంతాలకు బస్సులు నడపాలని కోరారు.అలాగే ప్రతి బస్టాండ్ అపరి శుభ్రంగా ఉన్నాయని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేకపోతే డిపో ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# నేడుఆదిశిలా క్షేత్రంలో ధ్వజారోహణం



**మల్దకల్ నవంబర్ 29 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలో శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారము ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.అనంతరం సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమాలు జరుగుతాయి.

# నేటి నుండి రెండో విడత నామినేషన్లు

**మల్దకల్ నవంబర్ 29 (జనంసాక్షి) :** మల్దకల్ మండలంలోనిగ్రామపంచాయతీ ఎన్నికలకు రెండో విడత నామినేషన్ల ఈనెల30నుండి ఎన్నికల నోటీసు జారీ ఉదయం 10:30 నుంచి సాయంత్రం5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,2 ననామినేషన్ల చివరి రోజు,3న నామినేషన్ల పరిశీలన, వచ్చేనెలఈనెల 6న నామినేషన్లు ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన,14న పోలింగ్,సమయం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2 నుండి ఓట్ల లెక్కింపు,మండలంలో 7 నామినేషన్ల కేంద్రాలను కేటాయించారు.ఎల్కూరు నామినేషన్ కేంద్రంలో ఎల్కూరు,నీల్లిపల్లి,మల్లెందొడ్డి, నాగర్ దొడ్డి నామినేషన్ కేంద్రంలో నాగర్ దొడ్డి, విఠలాపురం,తాటికుంట నామినేషన్ కేంద్రంలో తాటికుంట,కుర్తి రావులచెరువు,శేషంపల్లి, మల్దకల్ ఒకటి కేంద్రంలో మల్దకల్,మద్దెలబండ, మల్దకల్ 2 కేంద్రంలో పెద్దొడ్డి, చర్లగార్లపాడు,పెద్దతండా, బిజ్వారం కేంద్రంలో బిజ్వారం, మేకలసొంపల్లి,దాసరిపల్లి, పెద్దపల్లి కేంద్రంలో పెద్దపల్లి, పాల్వాయి,పావనంపల్లి, అమరవాయి కేంద్రంలో అమరవాయి,సద్దలోనిపల్లి, మంగంపేట,నేతువానీపల్లి గ్రామాల చెందిన అభ్యర్థులు నామినేషన్లు వెయ్యనున్నారు. 25 గ్రామపంచాయతీలో గాను 242 వార్డులు ఉన్నాయి. శనివారము ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు ఎలక్షన్ సామాగ్రిని అందజేశారు.



# గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం



**సదాశివపేట నవంబర్ 29(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని సూరారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సలావుద్దీన్ అన్నారు. శనివారం వార్డ్ మెంబర్ అభ్యర్థులతో కలిసి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్రామాల అభివృద్ధి దెబ్బతిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్రామాల అభివృద్ధికి నయా పైసా రాకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటపడిందని అన్నారు. తనకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంది కంది ఆలయ నిర్మాణ వైభవాన్ని అధ్యయనం చేసిన గీతం విద్యార్థులు



**పటాన్చెరు నవంబర్ 29 (జనంసాక్షి) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొదటి సంవత్సరం విద్యార్థులు సంగారెడ్డి జిల్లాలోని చారిత్రాత్మక నంది కంది ఆలయానికి స్కెచింగ్ విహారయాత్ర చేసి, దాని నిర్మాణ వైభవాన్ని అధ్యయనం చేశారు.అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, సందీప్ కాసిన మార్గ దర్శకత్వంలో, విద్యార్థులు ఆలయ నక్షత్ర ఆకారపు లేఅవుట్, దాని నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాలను అధ్యయనం చేశారు. ఆచరణాత్మక స్కెచింగ్ ద్వారా డిజైన్ అంశాలను నిశితంగా పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి, డాక్యుమెంటు చేయడానికి వారిని ప్రోత్సహించారు. ఇది దృశ్య, జ్ఞాపకశక్తిని పదును పెట్టడంతో పాటు, డిజైన్ సున్నితత్వాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడింది. విలక్షణమైన రేఖాగణితం, అద్భుతమైన రాతి నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన నంది కంది ఆలయం, సాంప్రదాయ భారతీయ వాస్తుశిల్పంలో రూపం, నిర్మాణం, అలంకారాల సామరస్యాన్ని అర్థం చేసుకోవడానికి స్ఫూర్తిదాయకమైన అభ్యాస వాతావరణంగా తోడ్పడింది. ఈ సందర్శన యువ వాస్తుశిల్పులలో అనుభవపూర్వక అభ్యాసంతో పాటు, వారసత్వ కట్టడాల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి ఉపకరించింది. ఇటువంటి క్షేత్ర సందర్శనలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడమే గాక, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పట్ల లోతైన అవగాహన, అపేక్షలను పెంపొందిస్తాయని అధ్యాపక సమన్వయకర్తలు అభిప్రాయపడ్డారు. నిర్మాణ సారాన్ని సంగ్రహించగల సామర్థ్యానికి నిదర్శనంగా విద్యార్థుల స్కెచ్ లు నిలవడమే గాక, తరగతి గది భావనలను వాస్తవ ప్రపంచ అన్వేషణతో అనుసంధానించాయి.

## హనుమాన్ మందిరం హుండీ లెక్కింపు



**సదాశివపేట నవంబర్ 29 (జనంసాక్షి) :** పట్టణంలోని లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరం హుండీనీ శనివారం నాడు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్, ఎండోమెంట్ అధికారులు శ్రీనివాస్, ఈవో శివ రుద్రప్ప ఆధ్వర్యంలో హుండీ లోని ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నాటి నుండి నేటి వరకు ఆదాయం ఒక లక్ష 14 వేల 788 రూపాయలు ఆదాయం మందిరం కు రావడం జరిగిందని తెలిపారు. హుండీ ఆదాయం దేవదాయ శాఖ ద్వారా ఆలయ అభివృద్ధి కోసమై విడుతలవారీగా వాడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల మనోహర్, గాజుల అశోక్, జయరాం మనోహర్, బాలరాజు, పూజారి చంద్రశేఖర్, ప్రసాద్, కన్నా, రాంచరణ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతపల్లి సర్పంచ్ అభ్యర్థిగా కె.రామచంద్ర గౌడ్ నామినేషన్



**సంగారెడ్డి టౌన్, నవంబర్ 29 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గుంతపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కలాల్ రామచందర్ గౌడ్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా ఎన్నుకోవాలని అన్నారు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



**మక్తల్, నవంబర్ 29 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులు, సర్పంచులతో పాటు రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను సత్తా చాటాలని మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారంమక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన బీజేపీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు చిల్లి గవ్వ ఇవ్వలేదని కేంద్రం నిధులతోనే పనులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం వల్లే డ్రైనేజీలు, మురుగునీరు జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు రావాలంటే బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. కేంద్రం నిధులతోనే పంచాయతీలు అభివృద్ధి సాధ్యమని అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీలను బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజల మద్దతు ఉన్న వారినే కాకుండా పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కొండయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కే .సోమశేఖర్ గౌడ్, మజ్జిగ సురేష్, దాదన్ పల్లి ప్రతాపరెడ్డి, కుర్వ హనుమంతు, అశోక్ గౌడ్, నల్లె నరసప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా యాదగిరి నామినేషన్

**సదాశివపేట, నవంబర్ 29(జనంసాక్షి) :** మండలంలోనీ వెంకటాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కౌవులే యాదగిరి వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ దాఖలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అబివృద్దికి కృషి చేస్తా అన్నారు.తనతో పాటు తన ప్యానల్ లో వార్డ్ మెంబర్ అభ్యర్థులను గెలించాలని కోరారు.



## ఉద్యమకారుల దీక్షా దివస్

### ఉద్యమకారులను ఘనంగా సన్మానం



**నారాయణపేట జిల్లా బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి)** ఉద్యమకారుల దీక్ష దివాస్ తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.జిల్లా కేంద్రంలో సింగారం చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు .యస్.రాజేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు హాజరైన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉద్యమ నాయకుడు విట్టల్ రావు ఆర్య ,మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి , కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ,జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉద్యమ కారులు, పాల్గొన్నారు.ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.నవంబర్ 29, 2009 యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన రోజు. ఆయన అన్నారు .కేసిఆరో చచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని గర్జించి కేసిఆర్ ఆమరణ నిరాహర దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన,14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సహకారమైందని అన్నారు.చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి మరెన్నో ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు.2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది.తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసిఆర్ యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసని అన్నారు.అలాంటి మహానీయుడైన కేసిఆర్ ప్రతినిత్యం పూజించినా తప్పు లేదు,మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన అవసరం వచ్చింది,తదుపరి ఉద్యమ నాయకులకు శాలువ, పూలమాలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విజయసాగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామా కమిటీ సభ్యులు, యువ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చివరి రోజు నామినేషన్లు జోరుగా..

**పటాన్చెరు నవంబర్ 29(జనంసాక్షి) :** పటాన్చెరువు మండల పరిధిలోని భానూర్, నందిగామ,క్యాసారం మూడు గ్రామపంచాయతీలకు నామినేషన్లు వేయడానికి చివరి రోజు అయిన శనివారం నాడు పటాన్చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యకర్తలు నాయకులు బారులు తీరారు.గ్రామపంచాయతీ చివరి రోజు సాధారణ ఎన్నికలు- 2025 సంబంధించి మూడోవ రోజు బానూరు, క్యాసారం, నందిగామకు జరిగినటువంటి నామినేషన్ల ప్రక్రియలో భానూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌కు సంబంధించిన నామినేషన్లు ఆరు, క్యాసారం సర్పంచ్ సంబంధించి ఎనిమిది, నందిగామ సర్పంచ్ నామినేషన్లు తొమ్మిది మొత్తం మూడు గ్రామపంచాయతీ సంబంధించిన నామి నేషన్లు సర్పంచ్ కు23మరియు వార్డ్ మెంబర్లకు 185 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీవో యాదగిరి చెప్పారు.ఈ కార్యక్రమంలో భానూర్ రిటర్నింగ్ అధికారిగా యోగి బాబు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ప్రకాష్ కేసారం మరియు







నందిగామ రిటర్నింగ్ అధికారిగా షరీఫ్ మీయ, రిటర్నింగ్ అధికారులుగా వెంకటేశ్వర్లు మరియు సుధారాణి ఈ నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.సహాయ ఎన్నికల అధికారి మరియు ఎంపీడీవో యాదగిరి సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు ఎంఆర్ఓ రంగారావు,ఎంపీఓ హరీష్ శంకర్ గౌడ్ పర్యవేక్షించారు.



## ఆలయ చైర్మన్ ఇంట్లోమూలరాముల పూజలు

### శిలా ద్వారాన్ని ప్రారంభించిన స్వామీజీ

### స్వామీజీ ఆశీస్సులు తీసుకున్న గద్వాల ఎమ్మెల్యే

**మల్దకల్, నవంబర్ 29 (జనంసాక్షి)** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారము ఉడిపి పలిమార్ పీఠాధిపతులు శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు హాజరై మూలరాముల పూజలు నిర్వహించారు. అంతకుముందు విద్యా మాన్య వేద పాఠశాలను కావేరీ భాయ్ సేతు రామారావు స్మారకార్థం వారి కుమారుడు పట్వారి ప్రహ్లాద రావు పద్మావతి సొంత పట్టా స్థలంలో భవనం నిర్మించి రామ లక్ష్మణ సీత ఆంజనేయ స్వామి సమేతంగా,కృష్ణా రుక్మిణి పద్మావతి విగ్రహ దాతలచే సేకరించి స్వామీజీకి భవనం పూర్తిగా స్వాధీనపరచడం జరిగింది. విగ్రహ దాతలు మల్దకల్ పి అరవిందరావు విజయమ్మ, గద్వాల గోవిందరావు సావిత్ర భాయ్ దంపతులు ఇవ్వడం జరిగింది.రమేష్ ఆచారి ఆధ్వర్యంలో దాతలచే సేకరించిన శిలా ప్రహరీ నిర్మాణానికి పశ్చిమశిలా ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,అరవిందరావు స్వగృహంలో శ్రీ మూలరాముల పూజలు నిర్వహించితీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

**స్వామీజీని దర్శించుకున్న ఎమ్మెల్యే**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శ్రీ విద్యాదీశ స్వామిని దర్శించుకుని వారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి,దీరేంద్రదాస్, మధుసూదనాచారి, రమేష్, రవిచారి, చంద్రశేఖరరావు, వెంకోబారావు,ముకుందరావు, సీతారామ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,శ్రీధర్ గౌడ్, తాటికుంట రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 29 (జనంసాక్షి) :** జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే కోస్గి, గుండు మల్ నామినేషన్ల కేంద్రాలను శనివారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ పరిశీలించారు.నామినేషన్ల ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారులతో చర్చించారు.నామినేషన్ల దాఖలు కు శనివారం చివరి రోజు కావడంతో ఇంత వరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని అక్కడి అధికారులకు ఆమె అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ వేస్తున్న అభ్యర్థులతో మాట్లాడారు.నామినేషన్ల ను అన్ని పత్రాలను జత పర్చి, తప్పులు లేకుండా దాఖలు చేయాలని, ఏమైనా సందేహం ఉంటే అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారి అబ్దుల్ ఖలీల్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.



## వృద్ధులు చిన్నారులకు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి

### న్యాయమూర్తి సాయి మనోజ్

**నారాయణపేట నవంబర్ 29(జనంసాక్షి):** ఆశ్రమంలో వృద్దులు,చిన్నారులకు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని న్యాయమూర్తి సాయి మనోజ్ ఆదేశించారు.శనివారం నారా యణపేట పట్టణంలోని బోరం బావి తగ్గారా ఉన్న వృద్ధాశ్ర మం, బాలసదనం ను ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి బి.సాయి మనోజ్ ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా అందబిరు హోమ్స్ లో ఉన్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమా నికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. తదుపరి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి,పిల్లల కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు.రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతుల ను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత, త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధిం చిన వాళ్ళకు అప్పచెపుతు న్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయ లు ఫ్రెష్ గా కొనుగోలు చేయ మని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు బెడ్ చీట్స్,రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గాఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్, ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ అని చూసారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల చదువులు ఆరాదీశారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక అన్ని విధాల 24 హార్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవా లని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## హుస్నాబాద్‌లో ట్రాఫిక్ ఏర్పాట్ల పరిశీలన

### ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగా అధికారులు పర్యటన

**హుస్నాబాద్ నవంబర్ 29 (జనంసాక్షి) :** ఈ నెల 3న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ విభాగం అధికారులు శనివారం హుస్నాబాద్‌లో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సంయుక్తంగా పర్యటిస్తూ పట్టణంలోని కీలక జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, డైవర్షన్‌లు, పార్కింగ్ సౌకర్యాలపై సమగ్ర ప్రణాళికను అధికారులు రూపొందించారు. పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఏసీపీ సుమన్ కుమార్ సంబంధిత శాఖలకు సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ విభాగం అధికారులు, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యటన రోజున అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని ఏసీపీ ఆదేశించారు. తదితరంగా, రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) నుంచి డిఈ నరేందర్, ఎస్ఈ సర్దార్ సింగ్, ఎస్ఈ సారంగపాణి ఈ పర్యటనలో పాల్గొని రహదారి సంబంధిత అవసరాలపై వివరాలు అందించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఏసీపీ సుమన్ కుమార్ సూచించారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం : సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్



**సదాశివపేట నవంబర్ 29(జనంసాక్షి) :** వెంకటాపురం గ్రామాభివృద్దే తన లక్ష్యమని, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వార్డు మెంబర్స్ అభ్యర్థులతో కలిసి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లగా వెంకటాపురం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించానాని, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో తాను గతంలో ఎంపీటీసీ గా పనిచేసే అవకాశం దక్కిందని గుర్తు చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని ప్రజలు తనకు ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## హైవే రహదారి పక్కన ఉన్న మురికి కాలువను ఆక్రమించవద్దు



**హుస్నాబాద్ నవంబర్ 29 (జనంసాక్షి) :** వ్యాపారస్తులు, దుకాణా దారులు కానీ హైవే రోడ్డు పక్కన డ్రైనేజీలో పై ఎలాంటి షాప్ బోర్డులు గాని బండ్లు గాని ఇతర వ్యాపారాలు గాని షాప్ కు సంబంధించిన వస్తువులు గాని పెట్టవద్దని శనివారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ హెచ్చరించారు. ఒకవేళ పెట్టినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. కమిషనర్ వెంట సిఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ



గద్వాల టౌన్ నవంబర్ 29 జనంసాక్షి : గద్వాల పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమంకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్,గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,గద్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ పాల్గొనీ పార్టీ జెండా ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చు డో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో ప్రాణపణంగా పెట్టి కేసీఆర్ నవంబర్ 29 చేసిన దీక్ష రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయం.కేసీఆర్ ధైర్య నిర్ణయంతోనే తెలంగాణ వాస్తవమైందని పేర్కొన్నారు.ఉద్యమ సమయంలో బెదిరింపులు వచ్చినా వెనక్కి తగ్గకుండా పోరాడిన నాయకుడు కేసీఆర్ ప్రజల కోసం ఎప్పుడు నిలబడ్డారని గుర్తు చేశారు.రాష్ట్ర సాధన తర్వాత కరెంట్,సాగునీరు,త్రాగు నీరు,పెన్షన్,రైతు సంక్షేమంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు.భవిష్యత్తులో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నమ్మకం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన దశ దిశను మార్చిన అపురూప గట్టమే దీక్షా దివస్

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 29 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప గట్టమే దీక్ష దివస్ అని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో శనివారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలివిడత ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది. 'కేసీఆర్ సచ్చుడో% తెలంగాణ వచ్చుడో' అన్న ధృఢ సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రజా ఉద్యమానికి నూతన దిశను చూపింది" అని గుర్తుచేశారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్,జిల్లా నాయకులతో కలసి జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమం నాటి ఫోటో ఎగ్జిబిషన్లు ప్రారంభించి తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మన్సూర్ అహ్మద్, పుట్టి విజయలక్ష్మి, రమణాగౌడ్, సార రామాగౌడ్, హరికృష్ణ, శేఖర్ గౌడ్, హన్మంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి, ముత్యంగారి సంతోష్ కుమార్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ జీవితంలో కీలక ఘట్టం : డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, నవంబర్ 29(జనంసాక్షి):** 36 ఏళ్ల విశిష్ట సేవలందించిన తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా మూడు దశాబ్దాలకుపైగా విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి, కర్తవ్యనిరతితో సేవలందించిన అధ్యాపక లోక సేవకుడు శ్రీనివాస్ రెడ్డి 36 సంవత్సరాల సుదీర్ఘ సేవలకు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 30న పదవీ విరమణ పొందుతున్న తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ ఏ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, పదవీ విరమణ ఉపాధ్యాయ జీవితంలో ఎంతో కీలకమైన ఘట్టం. విద్యాబోధనే లక్ష్యంగా నడిచే ఈ వృత్తిలో, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించి గుర్తింపు పొందిన శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రుల, విద్యార్థుల మన్ననలు పొందారు అని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న వారి అనుభవాలు, జ్ఞాపకాలు, సేవా భావాన్ని ప్రస్తుత ఉపాధ్యాయులతో పంచుకోవాలని డీఈఓ కోరారు. 36 సంవత్సరాలు 4 నెలలు 4 రోజులు పాటు ప్రభుత్వ ఉపాధ్యాయ రంగంలో నిబద్ధతతో సేవ చేయడం గొప్ప విశేషమని డిఇఓ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఒక ప్రముఖ అంకం ముగిసి, మరో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచిపోతాయి అని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. యంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనకు సహకరించిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల యంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ డి. ఓం ప్రకాష్‌కు ఘనంగా సన్మానం



**నాగల్గిద్ద నవంబర్ 29 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ పట్టణం శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ కు అయ్యప్ప స్వాములు అందరూ కలిసి శనివారం రోజు శ్రీ రామ మందిరం లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి మాట్లాడుతూ ఓం ప్రకాష్ స్వామి అంటేనే ఎల్లప్పుడు సేవలలో ముందుండే స్వామి అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, మల్లు పటేల్ గురుస్వామి, పాండు గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్ స్వామి,రవి స్వామి, నగేష్ స్వామి,ప్రకాష్ ఆచార్య స్వామి, సురేష్ స్వామి, మదన్ స్వామి, నవీన్ స్వామి మరియు శ్రీరామ మందిరం అయ్యప్ప సేవా సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు.

# పదవులు వేలం వేస్తే చట్టరీత్య క్రిమినల్ కేసులు

### రేపటి నుండి రెండో విడత నామినేషన్
### ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి
### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 29 (జనం సాక్షి ):** సర్పంచ్, వార్డు సభ్యుల పదవులు వేలం వేస్తే చట్ట రిత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట, నిజాంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్ ఈరోజు పూర్తవుతుందని , జిల్లాలో 492 గ్రామ పంచాయతీల మొదటి విడతగా 27 నవంబర్ నుంచి 29 నవంబర్ వరకు నామినేషన్ ప్రక్రియ మొదలైంది అన్నారు. మొదటి విడతలో 160 గ్రామ పంచాయతీలకు, 1402 వార్డులకు నామినేషన్ చివరి రోజు కావడం తో అధికార్లు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించాలన్నారు.

**రేపటి నుంచి రెండో విడత నామినేషన్లు :**

రేపటి నుంచి రెండో విడతగా 8 మండలాలలో 149 గ్రామ పంచాయతీలకు,1290 వార్డులకు నామినేషన్ ప్రక్రియ మొదలు కాబోతుందన్నారు . రేపటినుండి డిసెంబర్ రెండు వరకు నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.

పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులు సర్టిఫికెట్లు ఆలస్యం అయితే నామినేషన్ ఫామ్ లో పార్ట్ 3 లో అభ్యర్థుల వివరాలు పొందుపరిచే అవకాశం కూడా ఉందన్నారు. అభ్యర్థులందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు. బ్యాంక్ అధికారులకు పోస్టల్ అధికారులకు కూడా ఒక్కరోజులోనే బ్యాంక్ అకౌంట్,పోస్టల్ అకౌంట్ ఇవ్వాలని ఆదేశించమన్నారు. సర్పంచి, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీలకు ఎలాంటి బకాయి ఉండకుండా నోడ్యూ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. సర్పంచు వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ప్రజాస్వామ్యం లో పోటీ అవసరమని, పోటీ ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పవచ్చని తెలిపారు. పోటీచేసే అభ్యర్థులకు ఎలాంటి పర్మిషన్లు అయినా సభలు, సమావేశాలు ,వాహన పర్మిషన్లు స్థానిక సహస్ర కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలి యువ మహిళా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి

**27ఏళ్లకే జిల్లా కాంగ్రెస్ కమిటీ పగ్గాలు పట్టిన ధైర్యవంతురాలు**

**వీరనారి అంక్షా రెడ్డి మహిళా శక్తిగా మరింత ఎదగాలని ఆకాంక్ష**

**ఆంక్షా రెడ్డిని కలిసి అభినందించిన తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు**

**తూప్రాన్, నవంబర్ 29( జనం సాక్షి):** దేశంలోనే తొలి యువ మహిళా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి 27ఏళ్లకే జిల్లా కాంగ్రెస్ కమిటీ పగ్గాలు పట్టిన ధైర్యవంతురాలు అని ఆమెకు ప్రజల పట్ల, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల పట్ల నిబద్ధత కలిగి సేవలు అందించాలని, కాంగ్రెస్ పార్టీ పట్టిష్టతకు తండ్రిని మించిన తనయిగా ఎదగాలని ఆకాంక్షించారు. వీరనారి అంక్షా రెడ్డి మహిళా శక్తిగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంక్షా రెడ్డిని కలిసిన తూప్రాన్ ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన వీరనారి ఆంక్షా రెడ్డి గారిని తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల బృందం గజ్వేల్ లో కలిసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం భవ్యంగా జరిగింది. జర్నలిస్టులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా నాయకత్వానికి ప్రాధాన్యతనిచ్చే పార్టీగా నిలుస్తుందని, ఆ దిశగా



ఆంక్షా రెడ్డి వంటి ధైర్య వంతమైన యువ నాయకురాలు డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం పార్టీకి బలం చేకూర్చే అంశమని పేర్కొన్నారు. మహిళా సాధి కారత కోసం ఆమె పోషిస్తున్న పాత్ర ఆదర్శ నీయమని, కొత్త బాధ్యతల్లో మరింత ప్రజలకు చేరువ అవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేస్తూ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరాములు (మన కర్తవ్యం), శివశంకర్ గౌడ్ (జ్యోతి), పెద్దిగారి నగేష్ గుప్త (జనం సాక్షి), జీ. భాస్కర్ గౌడ్ (టీవీ5), తీగుళ్ళ నాగరాజు ముదిరాజు(మెట్రో), చెలిమెల కుమ్మరి రామస్వామి(సూర్య), వెంకటోల్ల శివకృష్ణ గౌడ్(ఆకాశ జ్యోతి), నవీన్(సాక్షి టీవీ), సర్గల స్వామి(నిఘా నేత్రం), గడ్డం ప్రశాంత్ కుమార్(బి.సి.ఎన్ న్యూస్), నడిపల్లి వెంకటేష్ ముదిరాజు, (తెలంగాణ కేసరి) రవి (మా తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.



## ఫసల్ వాది సర్పంచ్ అభ్యర్థిగా పట్నం నిర్మలాదేవి నామినేషన్

**సంగారెడ్డి, నవంబర్ 29( జనం సాక్షి) :** సంగారెడ్డి మండలంలోని ఫసల్ వాది సర్పంచ్ అభ్యర్థిగా పట్నం నిర్మలాదేవి మాణిక్యం శనివారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గ్రామంలోని పశుపతిశ్వర ఆలయం, శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీగా వెళ్ల వాడు మెంబర్లతో కలిసి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధిని చూసి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ**

**యమహా షోరూం ప్రారంభించిన అధికారులు**





**సంగారెడ్డి, నవంబర్ 29 (జనంసాక్షి) :** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన యమహా షోరూం ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల రంగంలో యమహా సరికొత్త కోరబడిని సృష్టిస్తుందన్నారు. యువత కోసం ప్రత్యేకమైన ఆకర్షణీయమైన వాహనాలు తయారు చేశారని తెలిపారు. అన్ని వాహనాలకు నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే ఆ వాహనం యొక్క విలువ పెరుగుతుందన్నారు. ఆయనతోపాటు ఎంబీఐ సత్యనారాయణ, శిరీష యమహా షోరూం ప్రతినిధులు దామోదర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు



## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**మునిపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అంతారం ,పెద్దచెల్మెడ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరారు. శనివారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మండల సీనియర్ నాయకులు శివశంకర్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. అంతారం గ్రామం నుంచి రాజు, కృష్ణవేణి వడ్ల శేఖర్ ,బేగరీ సంతోష్ తో పాటు 25 మంది చేరారు. పెద్ద చల్మెడ గ్రామం నుంచి మల్లెపల్లి నర్సింలుతో పాటు పదిమంది పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుకు చెందిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పంచాయతీ ఎన్నికల సమరం మొదలైనప్పటికీ మునిపల్లి మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతుండడం మంచి పరిణామన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్రామ్ పటేల్ ,మాజీ సర్పంచ్లు ఎడ్ల శంకర్ ,సిద్ధన్న పాటిల్ ,మల్లేశం, ప్రభు, నాయకులు జెట్టి సుధాకర్,ఎర్ర గొల్ల విట్టల్,విట్టల్ రెడ్డి ,మైబు పటేల్ ,తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అత్యధిక సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుంటాం

**కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు పంతులు హరీష్ పటేల్**



**మెదక్, నవంబర్ 29 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలలో చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తూ అత్యధిక గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని కొల్చారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ పటేల్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల సన్నాక సమావేశం మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అంకుశం గెస్ట్ హౌస్ లో బిజెపి మండల అధ్యక్షుడు ఘనాపూర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించచారు. ఈ సమావేశంలో గత పది సంవత్సరాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలోని జరిగిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడగాలని తీర్మానించారు. భారతీయ జనతా పార్టీ నుంచి యువకులకు అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో కొల్చారం మండలంలో అత్యధిక గ్రామపంచాయతీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలు విజ్ఞతగా ఆలోచించి గ్రామాలను అభివృద్ధిపరిచే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుండు నాని ,పల్లె రవికాంత్ ,చిటుకుల యాదగిరి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆడపిల్లలకు సామాజిక భావోద్వేగ శ్రేయస్సుపై సదస్సు

**సైకోలాజిస్ట్, కౌన్సిలర్ లావణ్య భరధ్వాజ్**

**చేర్యాల(జనంసాక్షి) నవంబర్ 29 :** చేర్యాల మండలంలోని ముస్త్యాల ఆదర్శ పాఠశాలలో ఆడపిల్లలకు సామాజిక భావోద్వేగ శ్రేయస్సు పై ప్రముఖ సైకాలాడిస్టు, కౌన్సిలర్ లావణ్య భరధ్వాజ్ దిశ నిర్దేశం చేశారు. పియంశ్రీ కార్యకలాపాలలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో లావణ్య భరధ్వాజ్ విద్యార్థులకు కోపం, దుఃఖం, భయం, ఆనందం వంటి భావాలను ఎలా నియంత్రించుకోవాలో తెలిపారు. ప్రతి వ్యక్తి వ్యక్తి ఒంటరిగా ఉన్న భావన నుండి బయటపడి ఆత్మవిశ్వాసం పెరుగలంటే మానవ సంబంధాలు బలపడలని తెలిపారు. 10వ తరగతి తర్వాత విద్యార్థులు ఏ కోర్స్ ఎంపిక చేసుకోవాలో మార్గనిర్దేశం చేసారు, విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవటానికి సూచనలు చేసారు. నైపుణ్యాల ద్వారా అభివృద్ధి ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయో తెలుపుతూ ఈ కార్యక్రమంతో విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ నిర్మించుకోవటానికి ఉపయోగపడుందని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ జె. భిక్షం, మద్దూర్ ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చివరి రోజు హెూరాహెూరీగా నామినేషన్లు



**రేగోడ్, డిసెంబర్29 (జనంసాక్షి):** రేగోడ్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు శనివారం హెూరాహెూరీగా కొనసాగాయి. మొదటి విడత ఎన్నికలు జరుగనున్న రేగోడ్ మండలంలో నామినేషన్లకు శనివారం చివరి రోజు కావడంతో పోటా పోటిగా నామినేషన్లు దాకాలయ్యాయి. మండలంలో18 పంచాయతీలకు గాను సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్లకు నామినేషన్లు వేశారు. మండల కేంద్రమైన రేగోడు గ్రామానికి చెందిన అనిత రామగౌడ్ సర్పంచ్ అభ్యర్తి మద్దతుదారులతో కలిసి ముందుగా రేగోడ్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా భాజా భజంత్రీలతో టపాకాయలు పేల్చుతూ వెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్**



**రేగోడ్, నవంబర్29 (జనంసాక్షి):** ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రేగోడ్ మండల పరిధిలోని జగిర్యాల శివారులో నాగారం ధన్ రాజ్ యొక్క ఆయిల్ పామ్ తోటను ఆయన పరిశీలించి రైతులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న రైతులు పత్తి, వరితో పాటు ఆయిల్పామ్ సాగు చేయాలని సూచించారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కంపెనీ ప్రతినిధులు ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు చేస్తారని తెలిపారు.ఎకరాకు 57 మొక్కలు నాటుకోవచ్చని, ప్రభుత్వం రాయితీపై ఒక్కటి రూ.20కే అందిస్తోందని చెప్పారు.బిందు సేద్యం పరికరాలపై ఎస్సీ,ఎస్టీలకు 100శాతం, బీసీలకు 90శాతం, మిగతా వారికి 80 శాతం రాయితీ లభిస్తుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్ , లీవ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ తదితరులు ఉన్నారు.



## తెచ్చుకున్న తెలంగాణ పదిలంగా ఉండాలంటే దొంగల పాలన పోవాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, నవంబర్ 29 (జనంసాక్షి) :** దీక్షా దివస్ సందర్భంగా కంది గ్రామంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సంగారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన శనివారం దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాలు, దీక్షా దివస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం , తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో ఉద్యమ ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు.అంతరం తెలంగాణ ఉద్యమకారులకు సన్మానించారు. సంగారెడ్డి ఐబీ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పూల మాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో,ఇంచార్జి , మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ , ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి , చంటి క్రాంతి కిరణ్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి , పటాన్చెరు కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బాలయ్య, మందుల వరలక్ష్మి, డా .శ్రీహరి ఉద్యమకారులు, మహిళలు, వివిధ నియోజకవర్గాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ నవంబర్ 29 జనం సాక్షి :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కన్నపేట రోడ్డుపై ఏర్పాటు చేస్తున్న సభ స్థలాన్ని సందర్శించిన ఆయన, భద్రతా చర్యలు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి హుస్నాబాద్ ప్రజలకు వివరించనున్నారని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఈ పర్యటన కీలకమవుతుందని పేర్కొంటూ, విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు, ఇరిగేషన్ వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు పలువురు కేబినెట్ మంత్రులు హాజరుకానున్నట్లు తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ అభివృద్ధికి 35 కోట్లు విడుదల



**హుస్నాబాద్ నవంబర్ 29 జనం సాక్షి :** హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ నూతన భవనాల నిర్మాణం మరియు క్యాంపస్ అభివృద్ధి కోసం ప్రభుత్వం 35 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంవత్సరం నుంచి హుస్నాబాద్ కేంద్రంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో, విద్యార్థులకు తాత్కాలిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు. మంత్రిగారి చొరవతో పెద్దఎత్తున నిధుల మంజూరు జరగడంతో విశ్వవిద్యాలయ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో కాలేజీకి శాశ్వత భవనాలు, అవసరమైన వసతులు, ఆధునిక విద్యా ప్రమాణాలకు అనుగుణంగా క్యాంపస్ అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి.

# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 29( జనం సాక్షి) :** డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర శనివారం జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 21న జరగబోయే జాతీయ లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు, కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి–కమ్–చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం జి. భవాని చంద్ర అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి బి. సౌజన్య పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్



అధికారులు, జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించాలన్నారు. పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. ప్రజలు తమ కేసులు లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

## జనగామ గ్రామ సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి జగదీశ్వరాచారి ఏకగ్రీవ ఎంపిక



**హుస్నాబాద్ నవంబర్ 29 జనం సాక్షి :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో సర్పంచ్ పదవికి బీజేపీ అభ్యర్థిగా జగదీశ్వరాచారిని గ్రామ బీజేపీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో జగదీశ్వరాచారి గెలుపుకోసం అందరూ ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు రాలేదని, ప్రస్తుతం రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయలేదని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే అందిస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అభ్యర్థి జగదీశ్వరాచారిని గెలిపిస్తే, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో జనగామ గ్రామానికి మరిన్ని నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని గ్రామ నాయకులు అన్నారు. గ్రామ ప్రజలు జగదీశ్వరాచారికి మద్దతు తెలపాలని, ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# బిసిలను నట్టేట ముంచి.. నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో నవంబర్ 29 జనం సాక్షి :** భావితరాలకు స్ఫూర్తి నింపిన, తెలంగాణ జాతి యావత్తు ఒక్కటి చేసిన దీక్ష. కె.సి.ఆర్ దీక్షతో సకల జనులు కదిలారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన దీక్ష దివాస్ సభ నుద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిని ఏకం చేసిన కె.సి.ఆర్.దీక్షా అని,భావితరాలకు చరిత్ర తెలవాలని ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణ అధ్యాయం ఈ దీక్ష దివాస్ అని, రాజ్యాంగబద్ధంగా,ప్రజాస్వామ్యబద్ధంగా సాగిన ఉద్యమంగా అభివర్ణించారు. హింస ద్వారా కాకుండా అహింస ద్వారా రాష్టాన్ని సాధించిన ఘనత కె.సి.ఆర్ దని, నెల్సన్ మండేలా కూడా హింస ద్వారా ఉద్యమాలు సాగవన్న స్ఫూర్తి నిచ్చారని, మహాత్మగాంధీ సాగించిన పంథా కె.సి.ఆర్ సొంతమని,కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ సంస్కారహీనగా కె.సి.ఆర్ ఉద్యమం డూప్లికేట్ అనడాన్ని తీవ్రంగా ఖండించారు.నాటి రాష్ట్రపతి లక్ష్యాన్ని బ్రతికి ఉన్నపుడు సాధించడం అభినందనీయం అని కె.సి.ఆర్ ని కొనియాడారు.ప్రణబ్ ముఖర్జీ పొగిడితే ఈ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని,విమర్శించారు. రాబోయేది కె.సి.ఆర్ ప్రభజనమన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని కుట్రలతో ఓడించిన మోసగాళ్ళు కాంగ్రెస్ పార్టీ.జూబ్లిహిల్స్ గెలిచి సంకలు గుద్దుతున్న కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో మట్టి కరిపిస్తాము.రాష్ట్రాన్ని అవగాహన లేని వారు పాలిస్తున్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించి మా చిత్తశుద్ధిని బలహీన పార్చలేరు తెలంగాణ సంప్రదాయం,సంస్కృతి,మానవ సంబంధాలు ప్రత్యేకమైనాయి.ఈ రాష్ట్రాన్ని పరోక్షంగా ఆంధ్రా నాయకులు తేలుతున్నారు.సాగు నీటి దోచుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ పడావు పెట్టినారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్. ధాన్యాంపై బోనస్ 14వేల కోట్లు బకాయి పడ్డది ప్రభుత్వం,రైతులను హరిగోస పడుతున్నారు.720మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళకు 2500,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థినులకు స్కూటీలు,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం,కె.సి.ఆర్ కిట్లు ఏమైనాయి అని ప్రశ్నించించారు.బి.సిలను కామారెడ్డి డిక్లరేషన్ సాక్షిగా మోసం చేసింది.42 శాతం రిజర్వేషన్లు మూలకు వేసి 17శాతానికి తెచ్చి బి. సిలను నట్టేట ముంచింది.నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దీక్షా దివాస్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# పిట్ట కొంచెం తోక ఘనం

### ఆదిలాబాద్ అడవుల్లో సంచారం

### అందాలారబోస్తున్న ఇండియన్ పారడైస్ ఫ్లై క్యాచర్

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి):** పిట్ట కొంచెం తోక ఘనం, ఇదేంటి అనుకుంటున్నారా? నిజమే ఈచిత్రంలో మీరు చూస్తున్న పిట్ట పేరు ఇండియన్ ప్యారడైజ్ ఫ్లై క్యాచర్, ఇది ప్రస్తుతం అంతరించి పోయే దశలో ఉందని వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ నిపుణులు చెబుతున్నారు. ఈ పిట్ట చూడడానికి చాలా చిన్నదిగా ఉంటుంది. కానీ దీని తోక మాత్రం అమాంతం పొడవుగా ఉంటుంది. గాలి వీస్తున్న కొద్ది దీని తోక గాలిలో నాట్యం చేస్తున్నట్లు మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. అంతే కాదు దీని నొసలిపై నీలి రంగులో పొడవాటి జుట్టు కలిగి గాలికి అటూ ఇటూ తిప్పడం ఈ పిట్ట అలవాటు. ప్రస్తుతం ఈ పిట్టలు ఎక్కడా కనిపించడం లేదు. ఈ పిట్ట ఫోటోను ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ శు క్రవారం కవ్వాల్ అభయారణ్యంలో తన కెమెరాల్లో బంధించాడు.



## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

**దస్తూరాబాద్, నవంబర్ 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మల్లాపూర్ ఆశ్రమ పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నామని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం ను అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలేత్తకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదవరావు , ప్రధానోపాధ్యాయుడు నాందేవ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దీక్షతో దిగివచ్చిన ప్రభుత్వాలు

**ఉద్యమాలు త్యాగాల ఫలితమే తెలంగాణ : నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప ధీరుడు కేసీఆర్**

**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను స్మరించడమే దీక్షా దివస్**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 29(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాలు త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని నాగర్ కర్నూల్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 29 నవంబర్ 2009 సంవత్సరంలో కెసిఆర్ 11 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనకు శ్రీకారం చుట్టిందన్నారు.కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ఎన్నో అడ్డంకులు ఆటంకాలు సృష్టించడానికి ఆంధ్ర పాలకులు చేసిన కుట్రలు అన్ని ఇన్ని కావని వాటన్నింటినీ ఛేదించుకొని తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా తన ప్రాణాలను ఫణంగా పెట్టి కెసిఆర్ దీక్షకు పూనుకున్నారన్నారు. హైదరాబాద్ మహానగరంలో దీక్షకు పూనుకుంటే ఆంధ్ర పాలకులు కేసీఆర్ దీక్షను భగ్నం చేయాలన్న కుట్రలో భాగంగా ఖమ్మం జిల్లాకు తరలించి అక్కడి నుంచి నిమ్స్ ఆస్పత్రికి తరలించగా 11 రోజులపాటు మంచి నీరు కూడా ముట్టుకోకుండా తెలంగాణ సాధన లక్ష్యంగా కేసీఆర్ దీక్ష చేశారన్నారు.అప్పటి కేంద్ర హెూం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఏకవాక్య తీర్మానంతో ప్రకటన చేయడం జరిగిందన్నారు.నీరు నిధులు నియామకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుగా భావించి సాగించిన తెలంగాణ ఉద్యమం కెసిఆర్ సారథ్యంలో సాకారం అయిందన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ కోసం పోరాటం సాగించిన నిజాం పాలనలో తెలంగాణ రాష్ట్రం



ఏర్పాటు ప్రక్రియ జరిగిన ఆంధ్ర పాలకులు అడ్డుకొని తెలంగాణకు ద్రోహం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని భుజాన ఎత్తుకున్న కేసీఆర్ అకుంఠిత దీక్షతో ముందుకు సాగి లక్షలాది తెలంగాణ ప్రజలను యువతను విద్యార్థులను మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం కళా సహకారమైందన్నారు.ఎందరో విద్యార్థులు యువకులు ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని ఉద్యమకారుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్నది ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు.

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప ధీరుడు కేసీఆర్ అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో వెంట నడిచిన ఉద్యమకారులను ప్రాణ త్యాగాలు చేసిన వారిని ఎన్నటికి ఈ సమాజం మరువదన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో కేసీఆర్ పేరును చేరపడానికి కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల గుండెల్లో నుంచి కెసిఆర్ పేరును తొలగించడం అసాధ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కలలు సాకారం చేసిన కేసీఆర్ ను తెలంగాణ బిడ్డలు తరాలు తరాలుగా మర్చిపోరు అన్నది గుర్తించుకోవాలన్నారు.బీఆర్ఎస్ నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్, గంగన ముని కురుమయ్య, నాగం శశిధర్ రెడ్డి, పోకల మనోహర్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగిన అంశాలను కళ్ళకు కట్టినట్లు ప్రస్తావించారు.అంతకుముందు నల్లవెల్లి కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు తదితరులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెలుమ సత్యం, తులసి రామ్ నాయక్, అర్థం రవి, ప్రదీప్, నరసింహ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి లతోపాటు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవ పంచాయతీలకు 20 లక్షలు ఇస్తా

**అమరచింత జనంసాక్షి :** ఏకగ్రీవ ఎన్నికైన గ్రామ పంచాయతీలకు మంత్రి వాకిటి శ్రీహరి నిధుల నుండి గ్రామ అభివృద్ధి నిమిత్తం 20 లక్షలు ఇస్తామన అన్నారు.శనివారం అమర చింత ఆత్మకూరు పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్న హక కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవాసం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం హాయంలో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడం. కష్టపడే కార్యకర్తలకు సర్పంచ్ సీట్లు కేటాయిస్తాం, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అని అన్నారు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఉచిత బస్సు ఉచిత విద్యుత్, సన్న బియ్యం ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇండ్లు తల్లులకు మహిళా సంఘాలకువడ్డీ లేని రుణాలు అనేక సంక్షేమ పథకాలు . ఈ కార్యక్రమంలో టి పి సి సి కల్లు గీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మహిమతుల్లా కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ అమరచింత టౌన్ అరుణ్ కుమార్ ఆత్మకూరు టౌన్ అధ్యక్షులు నల్గొండ శీను మార్కెట్ కమిటీ డైరెక్టర్ విష్ణు రవికాంత్ కమలాకరగౌడ్ మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ మహంకాళి విష్ణు ఆయా మండలాల నాయకులు తులసిరాజు జి. శీనుతౌ ఫిక్ బుచ్చన్న ఈర్లదిన్నె శ్రీనివాసులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

### బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తే

## తనవంతుగా 5 లక్షలు విరాళం

### బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**అమరచింత జనం సాక్షి నవంబర్ 29 :** శనివారం మండలంలోని 14 గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఏక గ్రీవంగా బీజేపీ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా ఎన్నుకోబడితే ఆ యొక్క గ్రామానికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు నా వంతు సహాయంగా .5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) గ్రామాభివృద్ధికి విరాళంగా ఇస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రకటించినట్లు అమరచింత మండల శాఖ పట్టణ రూరల్ శాఖ అధ్యక్షులు మంగా లావణ్య అంజన్ మల్లా రెడ్డి ప్రధాన కార్యదర్శులు వినోద్ సురేందర్ రెడ్డి ధర్మపురం శ్రీను ఉపాధ్యక్షులు భరత సింహారెడ్డి, ఒగ్గు వెంకటేష్ ,బీమ్సేన్, కోశాధికారి సాంభారీ సత్యనారాయణ తెలిపారు.

## సాయిమల అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా 18వ మహా పడిపూజ



**కాప్రా, నవంబర్ 29, (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లోని సాయిమల అయ్యప్పస్వామి దేవాలయంలో మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో శనివారం 18వ పడిపూజ ఘనంగా నిర్వహించారు.. ఉదయం గణపతి హెూమము అభిషేకములు పడిపూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, ట్రెజరర్ శేఖర్ చారి, జాయింట్ సెక్రెటరీ నిరంజన్ దాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, కృష్ణ యాదవ్, రామారావు, శ్రీహరి గౌడ్, యాదగిరి గౌడ్, కార్తీక్ గౌడ్, బాలకృష్ణారెడ్డి,జై మల్లారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్ రెడ్డి, చిన్నరెడ్డి , పోలీస్ కృష్ణారెడ్డి, పోలీస్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.